RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 229 మంగళవారం, సెప్టెంబర్ 01, 2026, పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

# కేసీఆర్ రాజీనామా చేయాలి..

## ఆందోళనలకు పిలుపునిచ్చిన సీఎం

**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఘాటైన వ్యాఖ్యలతో తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్‌కు.. నాకు పోలిక ఏంటి? అంటూ సీఎం ఫైర్ అయ్యారు. కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబ సభ్యులకు, బంధువులకు పదవులు కట్టబెట్టారని విమర్శించారు. తాను సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదవులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. దేశంలోనే ప్రధాన ప్రతిపక్ష నేత వైఫల్యం చెందిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వ్యాఖ్యానించారు. 'పదేళ్లలో మీరు ఏం చేశారో.. రెండున్నరేళ్లలో మేం ఏం చేశామో అసెంబ్లీకి చర్చకు సిద్ధం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం ముసారాంబాగ్ హైలెవెల్ బ్రిడ్జిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలపై తీవ్ర విమర్శలు




చేశారు.ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ అభివృద్ధి..హైదరాబాద్ అతివేగంగా విస్తరిస్తోందని.. ఈ మహానగరాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా మారిందని.. ప్రపంచంతో హైదరాబాద్ పోటీ పడుతోందన్నారు సీఎం. వివిధ రంగాలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు. మౌలిక వసతుల విస్తరణ కూడా అవసరం అని పేర్కొన్న సీఎం.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ జరగడం లేదన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని సీఎం చెప్పారు. అభివృద్ధి కోసం తెలంగాణను 3 భాగాలుగా విభజించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ పక్కన నివసించేవారి పరిస్థితి అత్యంత దయనీయం అని.. మూసీకి వరదలు వస్తే ప్రజలు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ముసారాంబాగ్ వంతెనను ఎందుకు నిర్మించలేదని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత రెండేళ్లలోనే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. పదేళ్లలో అంబర్‌పేట్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టారా? అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు.

తెలంగాణలో తొలిసారిగా కవచ్ ప్రాజెక్ట్‌ను

# అమలు చేస్తున్నాం

## : కిషన్‌రెడ్డి



**మహబూబ్‌నగర్, ఆగస్టు 31 :** తెలంగాణ రాష్ట్రంలోని రైల్వేల అభివృద్ధికి అంకిత భావంతో తాము పనిచేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొత్త రైల్వే ట్రాక్‌లు, వాటిని ఉన్నతీకరణ చేసే విధంగా పనులు చేపడుతు న్నామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆధునికీకరణ పనులు కొనసాగుతున్న రైల్వేస్టేషన్ పనులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ ఈరోజు (సోమవారం) పరిశీలి ంచారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. మహబూబ్‌నగర్‌ను రైల్వేహాబ్‌గా మారుస్తు న్నా మని వెల్లడించారు. 5 వందేభారత్ రైళ్లను కేంద్రప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిందని ప్రస్తా వించారు. మోదీ హయాంలోని పదేళ్లలో 100 కొత్త రైళ్లను తెలంగాణలో అందుబాటులోకి తీసుకు వచ్చామని వెల్లడించారు.తెలంగాణలో 42 రైల్వేస్టేషన్లను ఏకకాలంలో అభివృద్ధి చేస్తు న్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొచ్చారు.

2014కు ముందు రైల్వేస్టేషన్లు అధ్వానంగా ఉండేవని.. మారిందని తెలిపారు.

# బీజేపీ ఆఫీస్‌పై దాడి..

## కాంగ్రెస్‌పై బండి సంజయ్ ధ్వజం



**హైదరాబాద్, ఆగస్టు 31 :** హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ పనిచేస్తోందా? అని నిలదీశారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే పోలీసులు తమాషా చూస్తున్నారా? అని ధ్వజమెత్తారు.కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తు న్నారా?.. కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా? అని బండి సంజయ్ మండిపడ్డారు. భాగ్యనగరం నడిబొడ్డున ఉన్న జాతీయ పార్టీ రాష్ట్ర కార్యాల యానికి రక్షణ కల్పించే బాధ్యత మీకు లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. యూత్ కాంగ్రెస్ నేతలు అరాచకం సృష్టిస్తోంటే అక్కడ పోలీసులెందుకు లేరు? అని నిలదీశారు.

ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లోనే

# మేము ఓట్లు అడుగుతాం

## : మంత్రి పొంగులేటి

**మహబూబాబాద్, ఆగస్టు 31 :** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పేదలకు సంక్షేమం అందించడం, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. కేసముద్రంలో మంత్రి పొంగులేటి ఈరోజు (సోమవారం) పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో



మాట్లాడారు. 3,400 ఎకరాలకు పట్టాలు అందిస్తున్నాం.. పేదల దీవెనలు, ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడూ అండగా ఉంటాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. నిరంతరం ప్రజలతో కలిసి ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని వెల్లడించారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు ఎలాంటి గోస పడ్డారో అందరికీ తెలుసునని అన్నారు. అప్పటి రెవెన్యూ మంత్రిగా ఉన్నవారు ప్రజలను కలిశారా?, ప్రజల సమస్యలు తెలుసుకున్నారా? ఇప్పుడు అలాంటి వారు తమకు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈరోజు 780 మంది రైతులకు, సుమారు 1,400 ఎకరాలకు పట్టా పాస్ పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 3,400 ఎకరాల భూమికి రైతులకు పట్టాలు అందించామని చెప్పారు.

కేసీఆర్ పెట్టిన తిండి తిని ప్రశాంత్ రెడ్డి

# తండ్రీకూతుళ్లను విడదీశారు

## : కల్వకుంట్ల కవిత



**నిజామాబాద్:** బీఆర్ఎస్ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిపై తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ పెద్ద కొడుకుగా ప్రశాంత్ రెడ్డి చెప్పుకుంటారని.. కానీ, మహాభారతంలో శకుని వంటి వ్యక్తి ఆయనని మండిపడ్డారు. జీవితంలో హరీశ్ రావు, సంతోశ్ కుమార్‌నైనా క్షమిస్తా.. కానీ ప్రశాంత్ రెడ్డిని మాత్రం క్షమించనని కవిత తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన రెండో రోజే కాంగ్రెస్ నాయకులను ఆయన కలిశారని ఆరోపించారు. కేసీఆర్ పెట్టిన తిండి తిని తండ్రీ, బిడ్డలను విడదీశారని కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తి రావాల్సిందేనని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. 'నిజామాబాద్ కోడలిగా ఇక్కడ పని చేశా. నాకు మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి. మీరే నా ధైర్యం' అని కవిత అన్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే తాను ఎక్కడికైనా, ఉన్నానని చెప్పారు.

ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే

# ప్రభుత్వం మేల్కొంటుంది

## : హరీశ్ రావు

**హైదరాబాద్, ఆగస్టు 31:** తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తుక్కుగూడలో నర్స్ హత్య ఘటనపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదని.. ప్రజల ప్రాణాలకు కూడా భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. గురుకులంలో చదివి, పేదరికాన్ని జయించి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణహత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య అనంతరం అత్యాచారం జరిగినట్లు వస్తున్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అరాచకాలు పెరిగి, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. హోం శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా మారుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే ప్రభుత్వం మేల్కొంటుందని హరీశ్ ప్రశ్నించారు. 'మహిళలకు భద్రత కల్పించలేని మీకు హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా? ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చేయాలి. రాష్ట్రంలో దిగజారుతున్న మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ ఎక్స్‌లో హరీశ్‌రావు పోస్ట్ చేశారు.

# ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..

## బీసీ డెడికేటెడ్ కమిషన్ గడువు పొడిగింపు

**అమరావతి, ఆగస్టు 31 :** ఆంధ్రప్రదేశ్‌లో బీసీ డెడికేటెడ్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. కమిషన్ కాలపరిమితిని సెప్టెంబర్ 30వ తేదీ వరకు పెంచుతూ బీసీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ -11ను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో బీసీ డెడికేటెడ్ కమిషన్ తన అధ్యయనాన్ని కొనసాగించేందుకు మరింత సమయం లభించనుంది. రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో కొనసాగుతున్న బీసీ డెడికేటెడ్ కమిషన్ ప్రధానంగా స్థానిక సంస్థల్లో బీసీల వెనుకబాటుతనంపై అధ్యయనం చేస్తోంది. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీసీల సామాజిక, ఆర్థిక,




రాజకీయ పరిస్థితులను కమిషన్ పరిశీలిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు అవసరమైన అంశాలపై కమిషన్ అధ్యయనం చేస్తోంది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో బీసీల పరిస్థితి, వారి ప్రాతినిధ్యం, వెనుకబాటుతనానికి సంబంధించిన అంశాలను పరిశీలించే ప్రక్రియ కొనసాగుతోంది. కమిషన్ సేకరించిన సమాచారం, అధ్యయనం ఆధారంగా ప్రభుత్వానికి నివేదిక, సిఫార్సులు అందించే అవకాశం ఉంది. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించిన నిర్ణయాలకు డెడికేటెడ్ కమిషన్ అధ్యయనం కీలకంగా మారనుంది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కమిషన్ గడువు పొడిగింపు ప్రాధాన్యం సంతరించుకుంది.

ఇరాన్‌లో లక్ష మందికి పైగా నిరసనకారుల హత్య

## : ట్రంప్ సంచలన ఆరోపణలు..



**అమెరికా:** ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ప్రభుత్వం లక్ష మందికి పైగా నిరసనకారులను చంపిందని ఆయన ఆరో పించారు. ఈ మరణాలకు బాధ్యులైన ఇరాన్ నాయకత్వంపై యుద్ధ నేరాల కింద విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ట్రంప్ సోమవారం తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్'లో ఇరాన్‌ను 'విఫల దేశం'గా అభివర్ణించారు ఇరాన్‌కు నౌకాదళం, వైమానిక దళం, కరెన్సీ లేవని, సైనికులు, పోలీసులకు జీతాలు చెల్లించడం లేదని, దేశంలో ద్రవ్యోల్బణం 300 శాతంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ అధికారికంగా ఒక 'విఫల దేశం'గా మారిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. దేశ నాయకత్వం పూర్తిగా గందరగోళంలో ఉందని, దేశాన్ని సక్రమంగా నడిపించే పరిస్థితిలో లేదని ఆయన ఆరోపించారు ఇరాన్ తన దేశంలోని నిరసనకారులను చంపుతోందని, ఇప్పటివరకు లక్ష మందికి పైగా మరణించారని ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు ఈ మరణాలకు బాధ్యులైన వారిని యుద్ధ నేరాలపై విచారించాలని ఆయన అన్నారు. అయితే ట్రంప్ చేసిన ఆరోపణలపై ఎలాంటి ఆధారాలూ లేవు. లక్ష మంది నిరసనకారులు మరణించారన్న సంఖ్యను అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు లేదా స్వతంత్ర పరిశీలకులు ధ్రువీకరించలేదు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఈవీఎంలను రద్దు చేయాలి.

- బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర మహాసభలో
- పార్టీ జాతీయ అధ్యక్షుడు దాస్ రాంనాయక్







పరిగి, సెప్టెంబర్ 1 ( తెలంగాణ డైలి న్యూస్ ) :
వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని కె.ఎన్.ఆర్ కళ్యాణ మంటపంలో బహుజన్ ముక్తి పార్టీ (బీఎమ్‌పీ) తెలంగాణ రాష్ట్ర మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభకు పార్టీ జాతీయ అధ్యక్షుడు దాస్ రాంనాయక్ ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు.?భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన అత్యంత విలువైన ఓటు హక్కును ఈవీఎం యంత్రాల ద్వారా అచేతనం చేస్తున్నారని దాస్ రాం నాయక్ తీవ్రంగా విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడుకోవడానికి ఈవీఎం యంత్రాలను తక్షణమే తొలగించి, పాత పద్ధతిలోనే కాగితపు ఓటు (బ్యాలెట్ పేపర్) ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఈవీఎం యంత్రాలను ధ్వంసం చేయడానికైనా వెనుకాడేది లేదని హెచ్చరించారు. గతంలో ఈవీఎం విధానాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ కాబట్టి, ఆ పార్టీ నేడు ఈ యంత్రాలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదని ఎద్దేవా చేశారు.?కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల (బీసీ) ప్రజలను తీవ్రంగా మోసం చేస్తోందని దాస్ రాం నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన జనాభా లెక్కల్లో బీసీలను సరిగ్గా లెక్కించలేదని, రాబోయే జనాభా సేకరణలో సైతం బీసీల వివరాల నమోదుకు ప్రత్యేక విభాగాన్ని కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ కులగణన చేపడుతుందో లేదో స్పష్టం చేయాలని, లేకపోతే అధికార పీఠాన్ని ఖాళీ చేయడానికి సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు.అనంతరం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది విద్యా త్రిరత్న మాట్లాడుతూ, బహుజన్ ముక్తి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కులగణనను పూర్తి చేసి, వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ?అనంతరం పరిగి నియోజకవర్గ శాసనసభ పోటీదారు, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పాత్లావత్ గట్ట్యా నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు సాగు చేసుకుంటున్న లావణి, పోడు భూములకు ప్రభుత్వం తక్షణమే హక్కు పత్రాలు (పక్కా పట్టాలు) మంజూరు చేయాలని కోరారు. అలాగే రైతులు పండించే పంటలకు మద్దతు ధరను రైతులే స్వయంగా నిర్ణయించుకునేలా చట్టబద్ధత కల్పించే కనీస మద్దతు ధర (ఎమ్ఎస్‌పి) చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.?ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు ముఫ్తీ మహమ్మద్ ఫైమోద్దీన్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రొఫెసర్ ధర్మయ్య, బీసీ జేఏసీ అధ్యకషుడు కోళ్ల జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు హరి నాయక్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గోవింద్ నాయక్, నాయకులు కొర్ర పాండు నాయక్, రవీందర్ నాయక్, చేర్క సత్తయ్య, లక్ష్మణ్ స్వామి, జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్, అరుణ్ నాయక్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా లోపాల సవరణకు మరో అవకాశం

- పరిగి మున్సిపల్ కమిషనర్ మల్లేష్



పరిగి, సెప్టెంబర్ 1 ( తెలంగాణ డైలి న్యూస్ )
పరిగి మున్సిపాలిటీ 13వ వార్డులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాలోని తప్పుల సవరణ, మ్యాపింగ్ ప్రక్రియ వేగంగా జరుగుతోందని మున్సిపల్ కమిషనర్ కే. మల్లేష్ తెలిపారు. సోమవారం 13వ వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీతో కలిసి ఆయన పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్యూ మరేషన్ నమోదులో పలు లాజికల్ లోపాలు వెలుగుచూశాయని చెప్పారు. ముఖ్యంగా తల్లి దండ్రులు-పిల్లల మధ్య వయస్సు తేడా 15 ఏళ్ల కంటే తక్కువగా లేదా 50 ఏళ్ల కంటే ఎక్కువగా ఉండటం, తాతనానమ్మల వయస్సు వ్యత్యాసం 40 ఏళ్ల కంటే తక్కువగా ఉండటం, సహోదరుల మధ్య వయస్సు తేడా 9 నెలల కంటే తక్కువగా ఉండటం వంటి వివరాలను గుర్తించినట్లు వివరిం చారు. అలాగే 2002 నాటి ఓటరు జాబితాతో తండ్రి పేరు సరిపోలకపోవడం, కుటుంబ వివరాల్లో తేడాలు ఉన్న వారికి బిఎల్ఓల ద్వారా నోటీసులు అందిస్తున్నామని తెలిపారు.నోటీసులు పొందిన వారు, మ్యాపింగ్ కాని ఓటర్లు నిర్దేశిత సమయం ముగిసేలోగా తగిన ధ్రువీకరణ పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో గానీ, బిఎల్ఓలు నుస్రత్ ఫాతిమా, నర్సమ్మలకు గానీ అందజేసి వివరాలు సరిచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం 13వ వార్డులోని సిద్ధార్థ పాఠశాల వద్ద ప్రత్యేకంగా పత్రాల సేకరణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానికులు వాలే శంకర్, యూసుఫుద్దీన్, అంజాద్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ టెస్ట్ చేయించుకోవాలా- అయితే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి




: తెలంగాణ రాష్ట్రంలో హెచ్ఐవీ బాధితులు లక్షన్నర మంది వరకు ఉంటారని ప్రభుత్వం అంచనా వేసింది. వీరిలో ఆసుపత్రులకు వచ్చి చికిత్స తీసుకుంటున్నవారు దాదాపు 1,30,000 మంది వరకు ఉంటారు. మరో 20 వేల మంది ట్రీట్?మెంట్ తీసుకుంటున్నారా? లేదా అనే విషయాలు మాత్రం తెలియడం లేదు. ఈ నేపథ్యంలో మిగతా వారిని కూడా గుర్తించి చికిత్స అందించేందుకు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (టీఎస్ఏసీఎస్-టీసాక్స్) వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. యువత కూడా ఎక్కువగానే ఉండే ఛాన్స్ : సాధారణంగా హెచ్ఐవీ అనుమానితులు డాక్టర్ల వద్దకు వచ్చి నిర్ధారణ చేసుకునేందుకు కాస్త వెనకాడతారు. సెక్స్ వర్కర్లతో పాటు కొన్ని హైరిస్క్ గ్రూప్‌ల్లోనే ఎక్కువ మంది హెచ్?ఐవీ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుంది. వీరిలోనూ యువత కూడా ఎక్కువగా ఉండే అవకాశం లేకపోలేదు. ఇలాంటి వారి కోసం టీసాక్స్ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రైల్వే స్టేషన్లు, బస్‌స్టేషన్లు, ఇతర బహిరంగ ప్రదేశాలు, ఆన్‌లైన్ వేదికల్లో క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.వ్యక్తిగత వివరాలేవీ అడగరు : క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేశాక అందులో ముందుగా రాష్ట్రాన్ని ఆ తర్వాత జిల్లాను నమోదు చేయాలి. ఆ తర్వాత ఏడు రకాల ప్రశ్నలు ఒకదాని తర్వాత ఒకటి వస్తాయి. వాటికి మనం సమాధానాలను అవును, కాదు రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఇందులో మొబైల్ నంబరు తప్ప పేరు సహా ఏ ఇతర వ్యక్తిగత వివరాలకు సంబంధించిన వాటిని అడగరు. ఈ ప్రశ్నలన్నింటికీ నిజాయతీగా అవును, కాదు అని సమాధానం ఇస్తే సదరు వ్యక్తికి హెచ్ఐవీ రిస్క్ ఉందా లేదా అనే అంచనాకు రావచ్చు. రిస్క్ ఉన్నట్టు తేలినప్పటికీ వ్యాధి నిర్ధారణ అయినట్టు మాత్రం భావించవద్దు. మళ్లీ తదుపరి మరో రెండు టెస్టులు చేయాల్సి ఉంటుంది.30 వేల మంది వాడారు : ఇందుకోసం దగ్గర్లోని యాంటీ రిట్రోవైరల్ థెరపీ (ఆర్ట్) కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. ఆ వివరాలను కూడా అక్కడే తెలుసుకునే వీలుంటుంది. తెలంగాణలో వచ్చే రెండు నెలల పాటు హెచ్ఐవీ, ఇతర సుఖ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అనేక రకాల కార్యక్రమాలను టీసాక్స్ చేపట్టనుంది. ఇప్పటికే ఆగస్టు 12 నుంచి క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అమలుకు తీసుకురాగా దాదాపు 30 వేల మంది దాన్ని వాడుకున్నారు. 2 వేల మంది అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు' అని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పీడీ విద్యాసాగర్ తెలిపారు.హెచ్ఐవీ , ఎయిడ్స్ రెండు ఒకటే అని చాలా మంది అనుకుంటారు. కానీ కాదు. హెచ్?ఐవీ, ఎయిడ్స్? మధ్య చాలా స్పష్టమైన తేడా ఉంది. హెచ్?ఐవీ అనేది ఒక వైరస్. అది శరీరంలోకి ప్రవేశించిన తర్వాత, మనల్ని రోగాల బారిన పడకుండా రక్షించే రోగనిరోధక శక్తిని (జణ4 కణాలను) క్రమంగా బలహీనంగా చేస్తుంది. ఒక వ్యక్తి శరీరంలో హెచ్?ఐవీ వైరస్ ఉన్నంత మాత్రాన అతనికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణకు రాకూడదు. సరైన మందులు వాడుతూ దశాబ్దాల పాటు సాధారణ జీవితాన్ని గడపవచ్చు. ఇది వైరస్ కాదు, ఎ×ఎ సంక్రమణకు సంబంధించిన అడ్వాన్స్?డ్? దశ. హెచ్?ఐవీ సోకిన వ్యక్తికి సరైన సమయంలో చికిత్స అందకపోతే సుమారు 8 నుంచి 10 ఏళ్ల తర్వాత అతని రోగనిరోధక శక్తి పూర్తిగా నాశనమైపోతుంది. దీని వల్ల, టీబీ (ుబఎవతీఛబత్రీశీంఱం), నిమోనియా వంటి చిన్న చిన్న ఇన్‌ఫెక్షన్లు కూడా శరీరాన్ని తీవ్రంగా ఇబ్బంది పెడతాయి.

# వర్గ పోరాటంతోనే కుల నిర్మూలన సాధ్యం

- వికారాబాద్‌లో సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులో
- కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు

మరొక కులాన్ని ఘర్షణ పెడితే పీడిత వర్గాల ఐక్యత దెబ్బతింటుందని, అన్ని కులాల్లోని పీడిత ప్రజలందరూ ఒకటైతేనే సమాజ మార్పుకు అవసరమైన సంఘటిత శక్తి లభిస్తుందన్నారు. కుల సమస్యను కేవలం కుల కోణంలో కాకుండా వర్గ పోరాట దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉందన్నారు. వేల సంవత్స రాలుగా కొనసాగుతున్న అణచివేతను, కుల పీడనను అంతం చేయడానికి పీడిత వర్గాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కుల సమస్య కేవలం పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి, యువజనులు సాగించిన సమరం ఈ తరం చేసిన మరో స్వాతంత్ర్య పోరాటం వంటిదని స్కైలాబ్ బాబు ప్రశంసించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థి లోకం సాధించిన విజయమని, రాబోయే రోజుల్లో జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థను పూర్తిగా రద్దు చేసి, వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి తెచ్చేంతవరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదల మధ్య మత, కుల






వికారాబాద్, సెప్టెంబర్ 1 ( తెలంగాణ డైలి న్యూస్ ) :
వర్గ పోరాట దృక్ప థంతోనే సమాజంలో కుల నిర్మూలన సాధ్యమవుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కార్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా స్థాయి సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా "కులం - వర్గం" అనే అంశంపై ప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సదరు కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ప్రధాన నిర్వాహకుడిగా వ్యవహరించారు?ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థను అంతం చేయడానికి వర్గ పోరాటమే ఏకైక మార్గమని స్కైలాబ్ బాబు పేర్కొన్నారు. ఒక కులంతో దళితుల సమస్య మాత్రమే కాదని, అది దేశ సమస్యగా పరిగణించాలన్నారు. హిందువులందరూ బంధువులని చెప్పే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ వంటి సంస్థలు అట్టడుగు వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై ఏనాడూ స్పందించలేదని ఆయన విమ ర్శించారు. దళితులపై జరుగుతున్న దాడులు, గుడిలోకి రానివ్వకుండా చేసే వివక్షకు వ్యతిరేకంగా ఈ సంస్థలు పోరాడలేదన్నారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ 12 ఏండ్ల పాలనలో దళితులపై దాడులు 300 రేట్లు పెరిగాయని, జాతీయ నేర విభాగా గణాంకాల ప్రకారం ఏడాదికి లక్షా 20 వేల దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరిణామ సమితి ద్వారా దళితులకు బడ్జెట్ దక్కకుండా చేస్తున్నారని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల దేశవ్యాప్తంగా మనువాద ఘర్షణలు సృష్టించి లబ్ధి పొందాలని చూసే రాజకీయ శక్తుల కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ?సమితి జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లా డుతూ.. వికారాబాద్ జిల్లాలో కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక ఉద్యమాల ఫలితంగా దళితుల్లో చైతన్యం పెరిగిందని, అగ్రకుల ఆధిపత్యాన్ని ఎదుర్కొనే ధైర్యం వచ్చిందని తెలిపారు. అయితే ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కులవివక్ష, అంటరానితనం కొనసాగుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలను నిర్మిస్తామని పేర్కొన్నారు.?ఈ శిక్షణా తరగతులలో న్యాయ సలహాదారు వెంకటయ్య, కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్, నాయకులు ఆంజనేయులు, మాణిక్యం, మంజునాథ్, కమల్, లక్ష్మి, వెంకటయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య, ప్రశాంత్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావులేకుండా కొత్త ఓటర్ల నమోదు.

- సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఫారాల స్వీకరణ
- అవగాహన కల్పించిన తహసిల్దార్ వెంకటేశ్వరి.. ఆర్ఐ





**పరిగి, సెప్టెంబర్ 1 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
వికారాబాద్ జిల్లా, పరిగి మండలం, నారాయణపూర్ గ్రామంలో సోమవారం రోజున స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఫారాల స్వీకరణ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల నిర్వహించిన ఓటర్ల నమోదు కార్యక్రమాల్లో సాంకేతిక లోపాలు, కొన్ని రకాల పొరపాట్ల వల్ల ఓటు హక్కు లభించని వారికి, నమోదు కాని వారికి ఈ సందర్భంగా ప్రజాప్రతిని ధులు, అధికారులు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఎలాంటి తప్పులు లేకుండా, అభ్యర్థుల తాజా ఫోటోల అప్డేషన్‌తో పాటు అవసరమైన ఫారాలను సేకరించారు. ?గ్రామ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పరిగి మండల తహసిల్దార్, ఆర్ఐ దివ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను, ఫారాల నింపే విధానాన్ని గ్రామ ప్రజలకు వారు వివరంగా తెలియజేశారు. పొరపాట్లకు తావులేకుండా వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, జీపీవోలు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఓబీసీ సెల్ నూతన కమిటీలకు దరఖాస్తుల ఆహ్వానం...!

**డిసిసి అధ్యక్షులు లాకవత్ ధనవంతి లక్ష్మీనారాయణ నాయక్...!!**



**జనగామ, ఆగస్టు 31**
జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో... ఓబీసీ సెల్ నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 3వ తేదీన ప్రారంభం కానుంది. జిల్లా, అసెంబ్లీ, డివిజన్, మండల, టౌన్ మరియు గ్రామ స్థాయిలలో ఛైర్మెన్ మరియు కమిటీ సభ్యుల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తులను సెప్టెంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జనగామ డీసీసీ కార్యాలయంలో సమర్పించాలని డిసిసి అధ్యక్షులు లాకవత్ ధనవంతి లక్ష్మీనారాయణ నాయకులు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేసే అనుభవం, ఆసక్తి, నిబద్ధత మరియు క్రమశిక్షణ కలిగిన నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఓబీసీ సెల్ అబ్జర్వర్లు తిరుపతి, రవీందర్, బాలు యాదవ్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల మల్లేష్, జనగామ పట్టణ అధ్యక్షుడు ధోర్నాల వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ చింతకింది మల్లేష్, కర్రే రాజశేఖర్, జాయ మల్లేష్, ఎదునూరి రవీందర్, మచ్చ ప్రవీణ్, కళ్యాణం సమ్మయ్య అలీమొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బండ్ల ఉమా చారి...!

**జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 31**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామంలో... కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ... పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో బండ్ల ఉమా చారి... కీలకంగా కృషి చేశారని కార్యకర్తలు తెలిపారు. ఆయన పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందించారు. ఆయన సేవలను గుర్తించిన కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండ్ల ఉమా చారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్న పార్టీ కార్య కర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాం తాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరిదే స్వప్న శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ మసూద్, జిల్లా నాయకులు దాత్రపు నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు హరీష్, గుర్రపు బాలరాజు, జంగిటి నరేష్ , బొట్టు గణపతి పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ


**రాజాపేట ఆగస్టు 31**




రాజపేటలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 8.9.10. తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే. ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మూడవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ మండలంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రైవేటు కాంట్రాక్టు రంగంలో పనిచేస్తున్న యువకులకు కనీస వేతనం భద్రత సామాజిక భద్రత కల్పించాలని కోరారు రాబోయే రోజులలో యువత సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూల పోచయ్య దయ్యాలసిద్ధులు కొయ్య బాబు బొద్దుల మహేష్ తరిగొప్పుల సిద్దు లు నాగారం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పరిగి ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం.. రెచ్చిపోతున్న కల్తీ మాఫియా..

- నేనే రాజు నేనే మంత్రిలా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ సీఐ
- గ్రామాలు పట్టణాలలో జోరుగా కల్లు, బెల్టు షాపుల, దందా.
- మామూళ్ల మత్తులో జోగుతున్న.. ఎక్సైజ్ సీఐ
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు కరువు..
- జిల్లా అధికారులు స్పందించి సీఐపై చర్యలు తీసుకోవాలి.
- పట్టణ ప్రజలు ప్రజాప్రతినిధుల డిమాండ్




**?పరిగి, సెప్టెంబర్ 1 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం ఏరులై పారుతున్న కల్తీకల్లు రోడ్డు పాలవుతున్న సామాన్య కుటుంబాలు ఫిర్యాదు చేస్తే పట్టించుకోని ఎక్సైజ్ శాఖ సీఐ, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫిర్యాదు దారులపై ఎగతాళి చేసి మాట్లాడుతున్నారే తప్ప విక్రయిదారులపై చర్యలు తీసుకోవడం లేదంటూ.. స్థానిక పట్టణ ప్రజలు ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో అక్రమ కల్లు దుకాణాలు, బెల్టు షాపుల దందా హద్దు అదుపు లేకుండా సాగుతోంది. నివాస ప్రాంతాల మధ్య, ప్రజలు నివసించే ఇళ్ల మధ్యలోనే యథేచ్ఛగా కల్లు దుకాణాలు, మద్యం బెల్టు షాపులను నిర్వహిస్తుండటంతో స్థానిక కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రతినిత్యం వేలాది మంది మందుబాబులు ఇక్కడికి చేరుకుని మద్యం, కల్లు తాగి కాలనీ వీధుల్లో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. కల్లు, మద్యం మత్తులో మైమరిచి ఇళ్ల ముందే పడిపోతుండటంతో మహిళలు, చిన్న పిల్లలు, వయోవృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కనీసం బయటకు రావాలన్నా, కాలనీ వీధుల్లో నడవాలన్నా భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

**- మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ**
కాలనీవాసులు పడుతున్న ఈ నరకయాతనపై ఎక్సైజ్ శాఖ అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. అధికారులు అసలు ఈ ప్రాంతం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు పరిగి ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలకు, భద్రతకు ముప్పు వాటిల్లుతున్నా అధికారులు స్పందించకపోవడం వెనుక విక్రయదారులు ఇచ్చిన కాడికి లంచాలు తీసుకుంటూ మామూళ్ల మత్తులో జోగుతున్నారనే సందేహాలను కాలనీవాసులు లేవనెత్తుతున్నారు. అక్రమ దందాను అరికట్టాల్సిన అధికారులే లంచాలకు కక్కుర్తి పడి నిర్వాహకులకు కొమ్ముకాస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**- జిల్లా ఎక్సైజ్ శాఖ ఉందా? నిద్రపోతుందా?**
కాలనీవాసులు పడుతున్న ఈ నరకయాతనపై ఎక్సైజ్ శాఖ అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. అధికారులు అసలు ఈ ప్రాంతం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు పరిగి ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలకు, భద్రతకు ముప్పు వాటిల్లుతున్నా అధికారులు స్పందించకపోవడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్లు ముడుతున్నాయా అనే సందేహాలను కాలనీవాసులు లేవనెత్తుతున్నారు. అక్రమ దందాను అరికట్టాల్సిన అధికారులే వారికి కొమ్ముకాస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**- ప్రజాప్రతినిధులనే ఎగతాళి చేస్తారా? -- మీదిగడ్డ శ్రీనివాస్**
ఈ క్రమంలో ఎక్సైజ్ శాఖ తీవ్ర నిర్లక్ష్యం, ఉదాసీనతపై 15వ వార్డు కౌన్సిలర్ మీదిగడ్డ శ్రీనివాస్ తీవ్ర ఆరోపణలు చేశారు. పరిగి పట్టణంలోని పలు వార్డులలో ఆయా కాలనీవాసులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై, ఇళ్ల మధ్యలో ఉన్న కల్లు దుకాణాలను వెంటనే తొలగించాలని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు స్వయంగా వెళ్లి ఫిర్యాదు చేసినా ఎక్సైజ్ సీఐ ఏమాత్రం పట్టించుకోలేదని తెలిపారు. ప్రజాసమస్యలను తీర్చాల్సిన అధికారి స్థానంలో ఉండి, బాధ్యతారాహిత్యంగా మాట్లాడటమే కాకుండా ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిని ఎగతాళి చేయడం ఎంతవరకు సమంజసమని తీవ్రంగా మండిపడ్డారు. చట్టాన్ని రక్షించాల్సిన అధికారి, 'నేనే రాజు నేనే మంత్రి' అన్నట్లుగా ప్రవర్తిస్తూ ప్రజాస్వామ్యాన్ని, ప్రజాప్రతినిధులను హేళన చేస్తున్నారని విమర్శించారు. సీఐ ప్రదర్శిస్తున్న ఈ తీవ్ర నిర్లక్ష్య వైఖరి పట్ల స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు.

**- ఒకే లైసెన్స్‌తో నాలుగైదు కల్లు కాంపౌండ్లు..**
నెలనెలా సమయానికి లంచాలు ముట్టజెప్తే ఎన్ని దుకాణాలైనా నడిపించు కోవచ్చు" అంటూ ఎక్సైజ్ సీఐ బహిరంగంగానే అక్రమార్కులకు ఆర్డర్ ఇచ్చినట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇళ్ల మధ్యలో నిర్వహిస్తున్న ఈ దుకాణాల వల్ల స్థానికులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఫిర్యాదు చేసినా సీఐ తమకేమీ పట్టన్నట్లు వ్యవహరి స్తున్నారని పట్టణ ప్రజలు ప్రజాప్రతినిధులు, పడుతున్నారు. కాసుల కోసం కన్నుమూసిన ఎక్సైజ్ సీఐపై, అక్రమ దుకాణాలపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

**- జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలి..**
ఇళ్ల మధ్యలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న అక్రమ కల్లు దుకాణాలు, బెల్టు షాపులను తక్షణమే ఇక్కడి నుంచి తొలగించాలని కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. పరిగిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, ప్రజల ప్రశాంతతను అల్లకల్లోలం చేస్తున్న ఈ దందాలపై వికారాబాద్ జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తూ, ఎగతాళిగా ప్రవర్తించిన ఎక్సైజ్ సీఐతో పాటు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కాలనీల మధ్య ఉన్న బెల్టు షాపులను సీజ్ చేసి ప్రజలకు విముక్తి కలిగించాలని జిల్లా పాలనా యంత్రాంగాన్ని కోరుతున్నారు.

మంగళవారం,
సెప్టెంబర్ 01, 2026
తెలంగాణ డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక



## అధికారుల పర్యవేక్షణ లోపమా..

# డ్రైవర్ల ఇష్టారాజ్యమా.

- రెండు గంటల పాటు నిలిచిన షాద్‌నగర్ వెళ్లే బస్సులు
- పసిపిల్లలతో అల్లాడిపోయిన ప్రయాణికులు..
- డిఎం జోక్యంతో కదిలిన బస్సులు
- ఫ్రీ టికెట్ పేరుతో మహిళల పట్ల చిన్న చూపు..





**?పరిగి, సెప్టెంబర్ 1 ( తెలంగాణ డైలి న్యూస్ ):**
పండుగ పూట సంతోషంగా సొంతూర్లకు చేరుకోవాలనుకున్న ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యం చుక్కలు చూపించింది. బస్టాండ్‌లో బస్సులు అందుబాటులో ఉన్నప్పటికీ అధికారుల సమయపాలన లోపం, డ్రైవర్ల బాధ్యతారాహిత్యం వల్ల ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి బస్ డిపో పరిధిలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే పండుగ సమయాల్లో డిపో పరిధిలో బస్సుల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారులపై ఉంది. బస్టాండ్‌లో ఆరు బస్సులు రెండు గంటల పాటు నిలిచిపోయినా, ప్రయాణికులు నేరుగా డిఎం దృష్టికి తీసుకెళ్లే వరకు ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. అలాగే పూర్వపు బస్సు సమయాలను అకస్మాత్తుగా మార్చివేయడం వల్ల ప్రయాణికులు గందరగోళానికి గురవుతున్నారు. ప్రైవేట్ డ్రైవర్లకు సరైన దిశానిర్దేశం, శిక్షణ లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది. సమాధానం కోసం వచ్చిన ప్రయాణికులతో “ఏ బస్సూ పోదు” అని నిర్లక్ష్యంగా మాట్లాడటం, ప్రయాణికులు దిగాల్సిన అధికారిక స్టాప్‌లలో బస్సులను నిలుపకుండా ఇష్టారాజ్యంగా వెళ్లడం వారి బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తోంది.పరిగి బస్టాండ్ ఆవరణలో షాద్‌నగర్ వెళ్లేందుకు ఆరు బస్సులు సిద్ధంగా ఉన్నప్పటికీ, అధికారులు దాదాపు రెండు గంటల పాటు ఏ ఒక్క బస్సును బయటకు తీయలేదు. దీంతో పండుగ రద్దీలో దూరప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు, పసిపిల్లలు, వయోవృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వేడి, ఉక్కపోత మధ్య గంటల కొద్దీ నిరీక్షించాల్సి రావడంతో ప్రయాణికుల సహనం నశించింది.

**– డ్రైవర్ల బాధ్యతారాహిత్యం -- రూట్ల మార్పుపై గందరగోళం**

ప్రయాణికులు ఏ బస్సు ఎప్పుడు బయలుదేరుతుందని అక్కడే ఉన్న డ్రైవర్లను విచారించగా, “ఏ బస్సూ పోదు, ఎప్పుడు పోతుందో మాకు తెలియదు” అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. ప్రైవేట్ డ్రైవర్లు తమకు తోచిన రీతిలో బస్సులు నడుపుతున్నారని, నిబంధనల ప్రకారం ప్రయాణికులు దిగాల్సిన అధికారిక స్టాప్‌లలో బస్సులను నిలిపేందుకు నిరాకరిస్తున్నారని ప్రయాణికులు ఆరోపించారు. గతంలో ఉన్న బస్సు సమయ వేళలను అకస్మాత్తుగా మార్చివేయడం వల్లే ప్రతిరోజూ వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**– డిఎమ్‌కు ఫిర్యాదుతో కదిలిన బస్సులు**

ఆర్టీసీ సిబ్బంది వైఖరితో విసిగిపోయిన ప్రయాణికులు పరిగి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ కు నేరుగా సమాచారం అందించారు. డిఎం తక్షణమే కల్పించుకుని అక్కడి సిబ్బందిని ఆదేశించడంతో ఎట్టకేలకు నిలిచిపోయిన బస్సులు ప్రయాణికులతో బయలుదేరాయి.


**– ఉచిత ప్రయాణంపై మహిళల తీవ్ర ఆగ్రహం.**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణ పథకం (మహాలక్ష్మి) ని సాకుగా చూపుతూ, ఆధార్ కార్డులు చూపిస్తున్న మహిళా ప్రయాణికుల పట్ల ఆర్టీసీ సిబ్బంది అత్యంత చులకన భావంతో వ్యవహరిస్తున్నారని పలువురు మహిళలు మండిపడ్డారు. “మేమేమీ ఉచిత బస్సు ప్రయాణం కావాలని ప్రభుత్వాన్ని అడగలేదు.. మహిళలమంటే అంత చులకనా? ఉచితం పేరుతో మమ్మల్ని అవమానించే హక్కు ఎవరిచ్చారు?” అని మహిళా ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.

**– విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలి.**

పండుగ వేళల్లో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాల్సిన ఆర్టీసీ సిబ్బంది ఈ విధంగా ప్రవర్తించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బస్సుల వేళలను పాత పద్ధతిలోనే క్రమబద్ధీకరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# మంథని ప్రజావాణికి కరువైన అధికారులు..




**మంథని, ఆగష్టు 31**
ప్రజల సమస్యలను అక్కడే పరిష్కరించడానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం మంథనిలో అపహాస్యం అవుతుంది.సమయం 11 గంటలు దాటిన కూడా సంబంధిత ప్రజావాణికి హాజరయ్యే కొన్ని శాఖల అధికారులు హాజరుకాలేదు.
అంతే కాకుండా జిల్లాలో కాకుండా మండల కేంద్రాలలో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా ప్రజలకు అవగాహన కల్పించడం లేదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.ప్రభుత్వ లక్ష్యాలకు కొందరు ప్రభుత్వ అధికారులు తూట్లు పొడుస్తున్నారని ఫిర్యాదుదారులు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు.ప్రజావాణి జరిగే ఎంపీడీవో కార్యాలయంలో దుర్వాసన వెదజల్లుతూ.. అపరిశుభ్రంగా ఉండడంతో ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుదారులు ముక్కున వేలేసుకుంటున్నారు.కనీస సౌకర్యాలు లేవని ఫిర్యాదుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు

# మెదక్ జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి పోలీస్ యాక్ట్ అమలు

- ధర్నాలు.. రాస్తారోకోలకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి శ్రీనివాస రావు ఐపీఎస్




**మెదక్,ఆగస్టు,31**
మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ -- 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. ఈసమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు,ప్రజా ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే నిర్లక్ష్యం.. నిలిచిన కంకల్

# లాల్ పహాడ్ రోడ్డు

- మంత్రి, ప్రభుత్వ కార్యదర్శికి వినతి పత్రం అందజేసిన
- అబద్దపు ప్రచారాలు మానుకొని వెంటనే పనులు పూర్తిచేయాలి
- ఎమ్మెల్యే నిర్లక్ష్యం పై మండిపడుతున్న..- బిజేపి నాయకులు



నిత్యం వేలాది మంది వాహనదారులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు గుంతలమయమైన ఈ రోడ్డుపై ప్రయాణిస్తూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని తిరుగుతున్నా ఎమ్మెల్యేకు పట్టకపోవడం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోవడానికి, ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి ఉదాసీన వైఖరే ప్రధాన కారణమని ఆరోపించారు. ప్రజా సంక్షేమా న్ని పక్కనబెట్టి నిధుల సాధనలో ఎమ్మెల్యే చూపుతున్న నిర్లక్ష్యం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని స్పష్టం చేశారు. ఈ రహదారి నిర్మాణానికి నిధులు విడుదల చేయించడంలో పనులను పర్యవేక్షించడంలో స్థానిక పరిగి శాసనసభ్యులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ బిజెపి నాయకులు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..వికారాబాద్ జిల్లా పూడూరు మండలం అంగడి చిట్టెంపల్లి గేటు నుండి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చౌదరి గూడ మండలం లాల్ పహాడ్ వరకు అత్యంత కీలకమైన రహదారి నిర్మాణ పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం, అలసత్వం కొనసాగు తున్నాయని భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రోజున రాష్ట్ర సచివాలయంలో రహదారులు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ లను బిజేపి నాయకుల బృందం నేరుగా కలిసి రహదారి అధ్వాన పరిస్థితిని సమగ్రంగా వివరించింది. ఈ మార్గంలో పనుల మందగమనం వల్ల నిత్యం ప్రయాణికులు పడుతున్న నరకయాతనను అధికారులకు, మంత్రికి కళ్ళకు కట్టినట్లు తెలిపారు. రహదారి నిర్మాణ పనులపై ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక శ్రద్ధ వహించి, నిధులు విడుదల చేసి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

**– స్థానిక పరిగి ఎమ్మెల్యే నిర్లక్ష్యం, అబద్ధాల ప్రచారంపై తీవ్ర ధ్వజం**

ఈ సందర్భంగా బిజేపి నాయకులు పరిగి శాసనసభ్యుని వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రహదారి నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ నిధులను మంజూరు చేయించడంలో స్థానిక ఎమ్మెల్యే తీవ్ర ఉదాసీనత వహిస్తున్నారని మండిపడ్డారు. క్షేత్రస్థా యిలో పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతుంటే, ఎమ్మెల్యే మాత్రం పనులు శరవేగంగా జరుగు తున్నాయంటూ అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్నారని ఆరోపిం చారు. నిత్యం వేలాది మంది ప్రయాణికులు, వాహనదారులు, రైతులు, విద్యార్థులు ఈ గుంతలమయమైన రహదారిపై ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారాన్ని పక్కనబెట్టి, కేవలం ప్రచా రాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ధ్వజమెత్తారు. నిధుల సాధనలో ఎమ్మెల్యే చూపించిన నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని, ఆయన ఆడుతున్న నాటకాలను, చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.?రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ప్రయాణ కష్టాలను తీర్చాలని కోరిన వారిలో వికారాబాద్ జిల్లా సమాచార సాంకేతిక విభాగ బాధ్యులు రవీంద్ర కంకల్, జిల్లా సహ సమన్వయకర్త కన్నయ్యల రాజు, నాయకులు కండ్లపల్లి శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లిలో భూభారతి రీ సర్వే



**చేగుంట,ఆగస్టు,31**
చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో భూభారతి రీ సర్వే పనులను రెవెన్యూ అధికారులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల సర్వేయర్ మొగులయ్య, సర్వేయర్లు ఎస్.రమణ, బాలకృష్ణ మాట్లాడుతూ.. భూముల రీ సర్వేలో ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. భూభారతి రీ సర్వే పై ప్రజలు కూడా సహకరించాలని కోరారు. తొలి విడత పైలెట్ ప్రాజెక్టుగా ఇబ్రహీంపూర్, రెడ్డిపల్లి, రాంపూర్, చేగుంట గ్రామాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రైతులందరూ సహకరించాలని కోరారు.

# డ్రైనేజీ మురుగు నీటిలో మంచి నీరు కలిసితం

**కాలనీవాసులకు కలుషిత నీటితో అంటువ్యాధులు ప్రబలించే ప్రమాదం**





**నర్వ, 31 ఆగష్టు**

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మురుగునీరు పారే డ్రైనేజీ కాలువలో గతంలో తాగునీరు కులాయి మంచినీటి పైపులైను డ్రైనేజీ కాల్వలో నుండి కొళాయి కనెక్షన్ ఇవ్వడం తో అట్టి పైపులైన్ మధ్యలో విరిగిపోవడంతో డ్రైనేజీ కాలువలో పారే మురుగునీరు ప్రజలు త్రాగే మంచినీటి వాటర్ రెండు ఒకే దాంట్లో వెళ్లడంతో ప్రజలకు మలేరియా డెంగు టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రభవిస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు . ఇట్టి విషయాన్నిఅధికారులకు ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని చూసి చూడనట్టు ప్రవర్తిస్తున్నారని అన్నారు.గత రెండు సంవత్సరాలుగా ఇదే తంతు జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఈ యొక్క కుళాయి కనెక్షన్ ఆశా వర్కర్ ఇంటికి సంబంధించిన కనెక్షన్ కావడంతో అట్టి ఆశా వర్కర్ కుచుట్టు ప్రక్కల ఉండే ప్రజలకు సంక్రమించే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు ఆశా వర్కర్ ఇంటి కులాయి కి వెళ్లే పైపులు ఈ సమస్యను సరి చేసుకో అని కాలనీవాసులు తెలపగా ఈ యొక్క సమస్య నాకు సంబంధం లేదు గ్రామంలో ఉండే గ్రామ సర్పంచ్ కు గ్రామ పంచాయితీకి సంబంధం నాకు ఎటువంటి సంబంధం లేదని ఆశా వర్కర్ బదులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఒక ఆశా వర్కర్ ఉండి ప్రజలకు ఇలాంటి సమస్యలపై వివరించేది పోయి చెప్పిన ప్రజలపై దౌర్జన్యాన్నికి పాల్పడడం జరుగుతుందని కాలనీ ప్రజలు వాపోతున్నారు. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ సెక్రెటరీ బుచ్చిరెడ్డిని వివరణ కోరగా ఈ యొక్క కనెక్షన్ గతంలో పందుల భారీ నుండి విరిగిపోవడం జరిగిందని తెలిపారు ఈ యొక్క సమస్య ఆశ వర్కర్లైన నారాయణమ్మ తన యొక్క కులాయి కనెక్షన్ కాబట్టి ఆ యొక్క పైపులైను తాను సరి చేసుకోవాలనిఎన్నోసార్లు తెలియజేసిన సరి చేసుకోవడం లేదని తెలియజేశారు. ఆశా వర్కర్ నారాయణమ్మ ఇట్టి పైపులను సరి చేసుకొని యెడల ఈ యొక్క కనెక్షన్ ను సిల్ చేయడం జరుగుతుందని అన్నారు.

# ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌తో ఎరువుల బుకింగ్ సులభం : మండల వ్యవసాయ అధికారి డాక్టర్ దాసరి నవ్య

**- 48 గంటల్లో ఎరువులు పొందే అవకాశం.. అన్ని కేటగిరీల రైతులకు అవకాశం**




**మంథని, 31 ఆగస్టు**

: ఎరువుల పంపిణీని పారదర్శకంగా, సులభతరం చేసేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ అందుబాటులోకి తెచ్చిన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన అన్ని రకాల ఎరువులను ముందస్తుగా నమోదు చేసుకోవచ్చని మంథని మండల వ్యవసాయ అధికారి డాక్టర్ దాసరి నవ్య తెలిపారు. నమోదు చేసుకున్న రైతులకు 48 గంటల్లో ఎరువులు అందేలా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టాదారు రైతులతో పాటు మరణించిన పట్టాదారుల వారసత్వం నమోదు కాని భూములను సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులు, అటవీ హక్కుల పట్టాలు కలిగిన వారు, పోడు భూములు, దేవాదాయ శాఖ భూములు, ప్రభుత్వ, సంస్థలు, సామాజిక భూములు సాగు చేస్తున్న రైతులు కూడా ఈ విధానం ద్వారా ఎరువులు పొందవచ్చని తెలిపారు. ఆధార్, ఫోన్ నంబర్ ధ్రువీకరణ అనంతరం భూమి వివరాలు నమోదు చేసేటప్పుడు సంబంధిత కేటగిరీని ఎంపిక చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ రికార్డుల్లో భూమి ఉన్న రైతులు, చట్టపరమైన వారసులు, యజమానులుగా ఉండి భూమి వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నవీకరించబడని రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. భూమి వివరాలు నమోదు కాని రైతులు 'భూమిని జోడించు' ఎంపిక ద్వారా సాగు చేస్తున్న భూమి సర్వే నంబర్, విస్తీర్ణాన్ని నమోదు చేస్తే సంబంధిత వ్యవసాయ అధికారి పరిశీలనకు వెళ్తుందని తెలిపారు. అధికారి ఆమోదం పొందిన తర్వాత ఎరువులను నమోదు చేసుకుని పొందవచ్చన్నారు. రైతులకు ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువులు నమోదు చేసుకోవడంలో ఇబ్బందులు లేకుండా వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎరువుల విక్రయదారులు సహకరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఎరువుల నిల్వలు, సరఫరా, పంపిణీపై వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోందని, రైతులు ఎరువుల లభ్యతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్ దాసరి నవ్య పేర్కొన్నారు.

# గడువులోగా సిసి బెడ్డు పనులు పూర్తి చేయాలి.

**చైర్మన్ అక్కిశ్రీనివాస్ గౌడ్**




**పెబ్బేరు,ఆగస్టు 31**

మున్సిపల్ కేంద్రాలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో చేపడుతున్న సీసీ బెడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీసీ బెడ్డు నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపం లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిమెంట్,కాంక్రీట్ మిశ్రమాన్ని వినియోగించాలని కాంట్రాక్టర్ కృష్ణకుమార్ రెడ్డిని ఆదేశించారు.బస్ స్టాండ్ లోకి బస్సుల రాకపోకలకు, ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని,నిర్ణీత గడువులోగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. బస్ స్టాండ్ అభివృద్ధికి మున్సిపాలిటీ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,కౌన్సిలర్లు పర్వీన్ షకీల్, జములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలే లక్ష్యంగా

# బంగారు ఆభరణాల చోరీ

- అంతర్రాష్ట్ర నిందితురాలి అరెస్ట్..
- తాండూరులో 5, కర్ణాటకలో 3 కేసులు ఛేదించిన పోలీసులు




**వికారాబాద్,సెప్టెంబర్ 1 ( తెలంగాణ డైలి న్యూస్ ):**

ఒంటరిగా నివసించే వితంతువులు, వృద్ధ మహిళల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, వారి దృష్టి మళ్లించి బంగారు ఆభరణాలు అపహరిస్తున్న ఒక ప్రమాదకర అంతర్రాష్ట్ర నిందితురాలిని వికారాబాద్ (సిసిఎస్) పోలీసులు అత్యంత చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్‌తో తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 చోరీ కేసులతో పాటు పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని 3 ప్రధాన కేసుల గుట్టు రట్టయింది. ?జిల్లా ప్రజల, ముఖ్యంగా మహిళలు వృద్ధుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యమివ్వాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే తాండూరు ప్రాంతంలో వరుసగా చోటుచేసుకున్న దృష్టి మళ్లింపు చోరీలపై ఎస్పీ తీవ్రంగా స్పందించారు. ఈ కేసుల పటిష్ట దర్యాప్తు బాధ్యతలను వికారాబాద్ నేర పరిశోధన విభాగం నిరీక్షకులు ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్‌కు అప్పగించారు. ?ఎస్పీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగిన ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, బాధితులు ఫిర్యాదు చేసిన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నేరం జరిగిన తీరు, నిందితురాలు అవలంబించిన శైలిని విశ్లేషిస్తూ నిరంతర దర్యాప్తు కొనసాగించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితురాలి కదలికలను నిశితంగా పరిశీలించారు. గతంలో వేర్వేరు ప్రాంతాల్లో నమోదైన పాత నేరాల సమాచారాన్ని సేకరించి, సాంకేతిక ఆధారాలతో సరిపోల్చి చూశారు. చివరికి అంతర్రాష్ట్ర నేరాలకు పాల్పడుతున్న ఆ నిందితురాలి చిరునామాను పక్కాగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

**- మాటువేసి మాయమాటలతో దోపిడీ..**

ఈ నిందితురాలి నేర శైలి అత్యంత విచిత్రంగా, పక్కా ప్రణాళికతో కూడి ఉంటుంది. ప్రధానంగా ఒంటరిగా ఉండే వృద్ధురాళ్లు, వితంతువుల నివాసాల వద్ద మాటు వేసేది. వారితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతున్నట్లు నటిస్తూ పరిచయం పెంచుకునేది. రకరకాల మాటలతో వారి దృష్టిని పూర్తిగా మళ్లించి, వారు ధరించిన బంగారు గొలుసులు, నెక్లెస్‌లు, గాజులు వంటి విలువైన ఆభరణాలను కంటిరెప్ప మూసి తెరిచేలోగా అపహరించి పరారయ్యేది. ఒకే చోట నేరం చేస్తే దొరికిపోతాననే భయంతో నిరంతరం ప్రాంతాలు మారుస్తూ ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే రీతిలో నేరాలకు పాల్పడేదన్నారు.

**- రూ. లక్షల విలువైన ఆభరణాల స్వాధీనం.**

సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్ నేతృత్వంలో సాగిన వేగవంతమైన దర్యాప్తులో నిందితురాలి దొంగతనాలకు సంబంధించి నమ్మశక్యంగాని నిజాలు వెలుగులోకి వచ్చాయి. తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 వేర్వేరు కేసుల్లో సుమారు 9.5 తులాల బంగారు ఆభరణాలను ఈమె అపహరించినట్లు రుజువైంది. విచారణలో భాగంగా పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని గదగ్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులు, నవనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు నమోదైనట్లు తేలింది. ఈ మూడు కేసులలో కలిపి మొత్తం 14.5 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు అధికారులు నిర్ధారించారు.

**- పోలీసుల చాకచక్యం - నిందితురాలి క్రిమినల్ చరిత్ర రట్టు..**

ఈ వరుస చోరీల వెనుక ఉన్న నిందితురాలిని పట్టుకోవడంలో సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో నమోదైన కేసుల మధ్య ఉన్న నేర విధానపు సారూప్యతను గుర్తించడమే ఈ కేసులో ప్రధాన మలుపు. సాంకేతిక ఆధారాలను సవివరంగా పోల్చి చూసి నిందితురాలిని బోనులో నిలబెట్టారు. నిందితురాలి నేర చరిత్రను పరిశీలించగా, గతంలో మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా ఎంఐడిసి పోలీస్ స్టేషన్‌లో 3 కేసులు, బర్షి పోలీస్ స్టేషన్‌లో 1 కేసు, అలాగే హైదరాబాద్ నగర మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో 1 కేసు నమోదైనట్లు సిసిఎస్ అధికారులు గుర్తించారు.

**- అపరిచితులతో అప్రమత్తత అవసరం**

ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్ మాట్లాడుతూ... "ఒంటరిగా నివసించే మహిళలు, వృద్ధులు అపరిచిత వ్యక్తుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి. అపరిచితులు మాటల్లో దించేందుకు ప్రయత్నించినా, అనుమానాస్పదంగా ప్రవర్తించినా వెంటనే అప్రమత్తమై స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర నంబర్లకు సమాచారం అందించాలి. విలువైన బంగారు ఆభరణాలు ధరించి ఒంటరిగా బయటకు వెళ్లేటప్పుడు మరింత నిఘాతో ఉండాలి. ఎవరినీ గుడ్డిగా నమ్మి వ్యక్తిగత వివరాలు చెప్పకూడదు" అని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేరస్థులపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.?ఈ సంక్లిష్టమైన కేసును ఛేదించడంలో వికారాబాద్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, తాండూరు పట్టణ ఉప నిరీక్షకులు (ఎస్ఐ) మమత పర్యవేక్షణలో ప్రధాన రక్షకులు (హెచ్‌సి) జయవర్ధన్, శివకుమార్, రక్షకులు (పిసి) రామకృష్ణ, సాయప్ప, శివరాజ్, పాండు, రాజు, రవీందర్, మహిళా రక్షకురాలు (డబ్ల్యూపిసి) గాయత్రి అత్యంత సమన్వయంతో పనిచేశారు. విశేష ప్రతిభ కనబరిచి అంతర్రాష్ట్ర నేరస్తురాలిని బంధించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా ప్రత్యేకంగా అభినందించారు.

## కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో

# తీవ్ర నిర్లక్ష్యం..

- మధ్యాహ్నం 1దాటిన కరువైన డాక్టర్లు..
- ప్రభుత్వ ఆసుపత్రిలో సమయపాలన శూన్యం
- వైద్యాధికారులపై కఠిన చర్యలకు స్థానికుల డిమాండ్





**కుల్కచర్ల, సెప్టెంబర్ ( తెలంగాణ డైలి న్యూస్ ) :**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలందిస్తూ పేదలకు అండగా నిలవాల్సిన వైద్య అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలను విస్మరిస్తున్నారు. విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ, కనీస సమ యపాలన పాటించకుండా రోగుల ప్రాణాలతో చెలగా టమాడుతున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట దాటినా ఆసుప త్రిలో ఒక్క వైద్యుడు కూడా అందుబాటులో లేకపోవడంతో, దూర ప్రాంతాల నుండి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధ్యతారాహిత్య ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకుంది. ఆసుపత్రికి ఏ రోజు కూడా వైద్యాధికారు లు, సిబ్బ ంది సరైన సమయానికి రారని స్థానికులు, రోగులు తీవ్ర ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం నుంచే చికిత్స కోసం వచ్చి క్యూలైన్లలో గంటల తరబడి వేచి చూస్తున్నా, వైద్యు లు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నెలకొందని వాపోతు న్నారు. అధికారుల ఈ ఉదాసీన వైఖరి వల్ల అత్యవసర పరిస్థి తుల్లో వచ్చే రోగులకు సరైన వైద్యం అందక ప్రాణాపాయ స్థితి తలెత్తుతోందని ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు.

**- నిత్యం ఇదే తంతు.. ఏళ్ల తరబడి వేధిస్తున్న సమస్యలు:**

ఆసుపత్రిలో ప్రతిరోజూ ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని స్థానికులు, క్రమంగా చికిత్స కోసం వచ్చే రోగులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. ఉదయం నుంచే క్యూలైన్లలో నిలబడి వేచి చూస్తున్నా, సమయానికి వైద్యులు రాకపోవడంతో రోగుల నిరీక్షణ తప్పడం లేదు. దీనికి తోడు ఆసుపత్రిలో తగినంత మంది సిబ్బంది లేకపోవడం, అవసరమైన అత్యవసర మందులు లభించకపోవడంతో పేద ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వైద్య సేవలకు కూడా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోందని వాపోతున్నారు.

**- జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం**

స్థానిక మండల వైద్యాధికారుల నిర్లక్ష్యంపై, అలాగే విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్న సిబ్బందిపై జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే వైద్యులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించేలా కఠిన ఆదేశాలు జారీ చేయాలని స్థానికులు మరియు బాధితులు కోరుతున్నారు. ఆసుపత్రిలో బయోమెట్రిక్ విధానాన్ని



పకడ్బందీగా అమలు చేసి, అవసరమైన మందులను అందుబా టులో ఉంచాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అతని కోసం నేను ఎక్కడిదాకా అయినా వెళ్తా..

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా "రోమాంచకం". సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు ఈ సినిమా సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఏషియన్ సినిమాస్ ద్వారా ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో రిలీజ్ చేస్తున్నారు. ఈ రోజు స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా "రోమాంచకం" చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు.



ఈ ఈవెంట్ హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ -- సందీప్ పై నాకున్న ప్రేమను మాటల్లో చెప్పలేను. అది ఒక దర్శకుడు, హీరో మధ్య ఉన్న బంధం కాదు, ఒక బ్రదర్స్ మధ్య ఉన్న బంధం కాదు, స్నేహితుల మధ్య బాండింగ్ కాదు. మా బంధం అంతకుమించింది. అర్జున్ రెడ్డి టైమ్ లో మేమిద్దరం ఒక యుద్ధం లాంటి ప్రయత్నం చేశాం. ఆ సినిమా వర్కవుట్ కాకుంటే ఏమయ్యేదో ఊహించలేకపోయాం. మాకు అప్పుడు డబ్బు లేదు, పేరు లేదు, ఇన్ఫ్లుయెన్స్ లేదు. పెళ్లిచూపులు కూడా రిలీజ్ కాలేదు కాబట్టి అభిమానులైన మీరు కూడా మా వెనక లేరు. జస్ట్ మేము ధైర్యంగా అడుగేశాం. అర్జున్ రెడ్డి సినిమా లేకుంటే ఆ సక్సెస్ మాత్రమే కాదు సందీప్ తో షేర్ చేసుకున్న ఎన్నో ఎక్సిపీరియన్స్ లు, మూవ్ మెంట్స్ మిస్ అయ్యేవాడిని. జీవితం గురించి మాట్లాడుకున్న ఎన్నో సందర్భాలు మిస్ అయ్యేవాడిని. డబ్బు లేనప్పుడు సందీప్ వాళ్ల బ్రదర్ ప్రణయ్, ఫాదర్ తో పొలం అమ్మించి నాతో నా మీద నమ్మకంతో అర్జున్ రెడ్డి సినిమా చేశాడు . వాళ్ల ఫ్యామిలీ సంపాదన మొత్తం ఒక సినిమా మీద ఇన్వెస్ట్ చేశాడు అన్నారు.సందీప్ కోసం నేను ఎక్కడిదాకా అయినా వెళ్తా, నాకోసం సందీప్ ఎక్కడిదాకా అయినా వస్తాడు. ఆయన పిలిచాక నేను ఈ ఫంక్షన్ కు రాకుంటే నేను బతికి ఎందుకు. సుమంత్ ను చూసినప్పుడు ఆయన కళ్లలో సినిమా పట్ల ఒక డ్రీమ్ కనిపించింది. అప్పుడే అనుకున్న సుమంత్ ప్రభాస్ ఏదో ఒక రోజు యాక్టర్ లేదా డైరెక్టర్ అవుతాడు. అప్పుడు మనం చేయగలిగినంత ఇతనికి చేయాలని. మేమ్ ఫేమస్ సినిమాకు నా వంతు ప్రమోషన్ చేశా. భద్రకాళీ లోగో పడుతుంటే అర్జున్ రెడ్డి సౌండ్ వినిపిస్తుంటుంది. సందీప్ అన్న ప్రణయ్ అన్న ఒక సినిమా చేస్తున్నారంటే అది తప్పకుండా విజయం సాధిస్తుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా. సందీప్, ప్రణయ్ తో పాటు ఈ కొత్త టీమ్ అందరికీ ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలి. వాసుకి కంపోజ్ చేసిన రాధారమణ పాట ఆనంద్ కు చాలా ఇష్టం. రోజూ వింటుంటాడు. సెప్టెంబర్ 2న ప్రీమియర్స్ తోనే ఈ సినిమా ఘన విజయం సాధించాలి. సినిమాకు వర్క్ చేస్తున్నప్పుడు మనం ఎంత ఎంజాయ్ చేశాం అనేది ముఖ్యం. సక్సెస్ ఇవాళ కాకుంటే రేపైనా వస్తుంది. మనపై మనకు నమ్మకం ఉండి, మనలో విజయం సాధించాలనే తపన ఉంటే తప్పకుండా విజయం దక్కుతుందని విజయ్ అన్నారుఅలాగే నేను ఎక్కడా ఇన్వాల్వ్ కాలేదు. మెయిన్ లీడ్ కాబట్టి హీరో అనే ఫీల్ సహజంగానే ఉంటుంది. కానీ సుమంత్ ప్రభాస్ అలాంటిదేం కనిపించకుండా ఫ్రెండ్స్ క్యారెక్టర్స్ అందరితో కలిసిపోయి బాగా నటించాడు. అతనిది అమాయకమైన క్యారెక్టర్. ఆ పాత్రలో బాగా నటించాడు అనిపించింది. అనంతిక పర్ ఫార్మెన్స్ రియల్లీ గుడ్. ఫ్రెండ్స్ క్యారెక్టర్స్ లో నటించిన వాళ్లంతా సూపర్బ్ గా నటించారు. మ్యూజిక్ కోసం వాసుకిని తీసుకున్నప్పుడు ఒక నమ్మకంతో తీసుకున్నాం అన్నారు. పాటలు, మ్యూజిక్



పాపులర్ ఫ్యాషన్ యాక్సెసరీస్ బ్రాండ్ వ యానిమల్ భామ తృప్తి డిమ్రి తొలి బ్రాండ్ అంబాసిడర్గా నియామకమైన విషయం తెలిసిందే. ఈ బ్రాండ్ రీసెంట్గా ఇప్పుడు ఇండియాలో సరికొత్త ఐకానిక్ సెక్సీ కలెక్షన్స్‌ను లాంచ్ చేసి నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ కోసం బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో మెరిసింది తృప్తి డిమ్రి. బ్లాక్ స్టైలిష్ కాస్ట్యూమ్స్‌లో డైమండ్ జ్యువెలరీ, సాఫ్ట్ వేవ్స్, రేడియేటింగ్ బోల్డ్ అవతార్‌లో గ్లామరస్‌గా కనిపిస్తూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది.ఢిల్లీలోని అంబియెన్స్ మాల్స్ విక్టోరియా సీక్రెట్ వద్ద కొత్త కలెక్షన్ లాంచ్ చేశారు. సెక్సీ కలెక్షన్లు ఎప్పుడూ కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే స్వయం వ్యక్తీకరణను మరింత పెంపొందించే విధంగా చేస్తాయని తృప్తి డిమ్రి చెప్పుకొచ్చింది. తృప్తి డిమ్రి ఈ ఏడాది ఓ రోమియో, మా బెహన్ సినిమాల్లో మెరిసింది. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో ప్రభాస్ నటిస్తోన్న స్పిరిట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

## బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో తృప్తి డిమ్రి హొయలు. టాక్ ఆఫ్ ది టౌన్‌గా కొత్త కలెక్షన్

## యూట్యూబ్‌లో ఏశనాగుల సాంగ్ హవా..



న్యాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఒదేల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్'. ఈ భారీ యాక్షన్ డ్రామా నుంచి ఇటీవల విడుదలైన 'ఏశనాగుల' పాటకు సోషల్ మీడియాలో విశేషమైన ఆదరణ లభిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ అందించిన మ్యూజిక్ ఈ జానపద/మాస్ సాంగ్ విడుదలైన కొద్ది గంటల్లోనే యూట్యూబ్‌లో ఇండియా వ్యాప్తంగా నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్ అవుతూ రికార్డు వ్యూస్ సాధిస్తోంది. రాక్‌స్టార్ అనిరుధ్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ రచయిత కాసర్ల శ్యామ్ అందించిన తెలంగాణ జానపద శైలి సాహిత్యం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ప్రభా బంగారిగళ్ల, అద్దుల జంగిరెడ్డిలు పాడిన తీరు ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది..ఈ పాట యూట్యూబ్‌లో రిలీజ్ అయిన వెంటనే నెటిజన్లను, మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుని శరవేగంగా మిలియన్ల కొద్దీ వ్యూస్, లైక్స్ సంపాదిస్తూ సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతోంది. ఇప్పటికే 'దసరా' వంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత నాని, శ్రీకాంత్ ఒడేలా కాంబినేషన్‌లో వస్తున్న రెండవ సినిమా ఇది. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ పాటలో నాని మాస్ అండ్ రస్టిక్ అవతార్ అభిమానులను ఎంతగానో థ్రిల్ చేస్తోంది. ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో ఈ పాటలోని మాస్ బీట్స్ ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి.మొత్తానికి ఈ పాట యూట్యూబ్‌లో ట్రెండింగ్ నంబర్ 1 గా నిలిచి, 'ది పారడైజ్' సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచేసింది. ఈ చిత్రం ద్వారా నాని మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## ప్రతి రోజూ రోమాంచకం ఫీల్ మా అందరిలో ఉండేది:

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా "రోమాంచకం". సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు ఈ సినిమా సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.ఏషియన్ సినిమాస్ ద్వారా ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో రిలీజ్ చేస్తున్నారు. ఈ రోజు స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా "రోమాంచకం" చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమం లోహీరోయిన్ అనంతిక సనిల్ కుమార్ మాట్లాడుతూ -- మా రోమాంచకం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అతిథిగా వచ్చిన విజయ్ గారికి థ్యాం క్స్. ఈ రోమాంచకం జర్నీలో పార్ట్ కావడం చాలా సంతోషం గా ఉందని అన్నాం౦ు.లాగే ఆమె మాట్లాడుతూ.. మా ప్రొడ్యూసర్ సందీప్, ప్రణయ్ గారికి, మా డైరెక్టర్ వేణుగోపాల్ గారికి థ్యాంక్స్. ఈ టీమ్ అందరితో ఎంతో సరదాగా, సంతోషంగా వర్క్ చేశాను. ప్రతి రోజూ రోమాంచకం ఫీల్ మా అందరిలో ఉండేది. డీవోపీ పవన్, మ్యూజిక్ డైరెక్టర్ వాసుకీ బెస్ట్ ఔట్ పుట్ ఇచ్చారు. సెప్టెంబర్ 3న మా సినిమా రిలీజ్ అవుతోంది. మీరంతా థియేటర్స్ కు వెళ్లి సినిమా చూడాలని కోరుకుంటున్నా. రోమాంచకం ఫ్రెండ్స్, ఫ్యామిలీ అందరితో చూసి ఎంజాయ్ చేసే ఎంటర్ టైనర్. అన్నారు.డైరెక్టర్ వేణుగోపాల్ ఈ కథ చెప్పినప్పుడు బాగా నవ్వుకున్నా. అయితే కథ చెప్పినంత బాగా సినిమా తీస్తావా అని అడిగాను. ఆయన ఒక 6 నిమిషాల నిడివి గల సీన్ తీసుకొని వచ్చి చూపించాడు. స్క్రిప్ట్ లో ఉన్న దానికంటే ఇంకా బాగా సీన్ తెరకెక్కించాడు అనిపించింది. అప్పటి నుంచి వేణుకే ఈ సినిమా బాధ్యత మొత్తం అప్పగించాను అన్నారు.అలాగే నేను ఎక్కడా ఇన్వాల్వ్ కాలేదు. మెయిన్ లీడ్ కాబట్టి హీరో అనే ఫీల్ సహజంగానే ఉంటుంది. కానీ సుమంత్ ప్రభాస్ అలాంటిదేం కనిపించకుండా ఫ్రెండ్స్ క్యారెక్టర్స్ అందరితో కలిసిపోయి బాగా నటించాడు. అతనిది అమాయకమైన క్యారెక్టర్. ఆ పాత్రలో బాగా నటించాడు అనిపించింది. అనంతిక పర్ ఫార్మెన్స్ రియల్లీ గుడ్. ఫ్రెండ్స్ క్యారెక్టర్స్ లో నటించిన వాళ్లంతా సూపర్బ్ గా నటించారు. మ్యూజిక్ కోసం వాసుకిని తీసుకున్నప్పుడు ఒక నమ్మకంతో తీసుకున్నాం అన్నారు. పాటలు, మ్యూజిక్ విన్నప్పుడు అది నిజమైంది



## కథ చెప్పినప్పుడు బాగా నవ్వుకున్నా.. నేను ఎక్కడా ఇన్వాల్వ్ కాలేదు

భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా "రోమాంచకం". సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో జరిగింది. ఈ ఈవెంట్ కు విజయ్ దేవరకొండ గెస్ట్ గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు, ప్రొడ్యూసర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ -- డైరెక్టర్ వేణుగోపాల్ ఈ కథ చెప్పినప్పుడు బాగా నవ్వుకున్నా. అయితే కథ చెప్పినంత బాగా సినిమా తీస్తావా అని అడిగాను. ఆయన ఒక 6 నిమిషాల నిడివి గల సీన్ తీసుకొని వచ్చి చూపించాడు. స్క్రిప్ట్ లో ఉన్న దానికంటే ఇంకా బాగా సీన్ తెరకెక్కించాడు అనిపించింది. అప్పటి నుంచి వేణుకే ఈ సినిమా బాధ్యత మొత్తం అప్పగించాను అన్నారు.అలాగే నేను ఎక్కడా ఇన్వాల్వ్ కాలేదు. మెయిన్ లీడ్ కాబట్టి హీరో అనే ఫీల్ సహజంగానే ఉంటుంది. కానీ సుమంత్ ప్రభాస్ అలాంటిదేం కనిపించకుండా ఫ్రెండ్స్ క్యారెక్టర్స్ అందరితో కలిసిపోయి బాగా నటించాడు. అతనిది అమాయకమైన క్యారెక్టర్. ఆ పాత్రలో బాగా నటించాడు అనిపించింది. అనంతిక పర్ ఫార్మెన్స్ రియల్లీ గుడ్. ఫ్రెండ్స్ క్యారెక్టర్స్ లో నటించిన వాళ్లంతా సూపర్బ్ గా నటించారు. మ్యూజిక్ కోసం వాసుకిని తీసుకున్నప్పుడు ఒక నమ్మకంతో తీసుకున్నాం అన్నారు. పాటలు, మ్యూజిక్ విన్నప్పుడు అది నిజమైంది అనిపించింది.సెప్టెంబర్ 3న సినిమా రిలీజ్, సెప్టెంబర్ 2నే ప్రీమియర్స్ వేస్తున్నాం. డైరెక్టర్ వేణుగోపాల్ కల నిజమయ్యే రోజు సెప్టెంబర్ 3. ఆ తర్వాత నువ్వు ఎన్ని సినిమాలు చేసినా ఆ రోజు నీ జీవితంలో మర్చిపోలేనిదిగా ఉంటుంది. నాకు, విజయ్ కు అర్జున్ రెడ్డి రిలీజైన ఆగస్టు 24 ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అలాంటి రోజు నీకూ రావాలని కోరుకుంటున్నా. ఈ సినిమా కోసం టీమ్ అంతా చాలా కష్టపడ్డారు. సినిమా అంతా గట్టిగా నవ్వుకుంటారు. ఈ సినిమా కోసం మీరు వెచ్చించే డబ్బు, సమయం ఏమాత్రం వృథా కాదు. మళ్లీ సినిమా చూడాలని కూడా అనుకుంటారు. అలాంటి ఫన్ సీన్స్ కూడా ఉన్నాయని సందీప్ రెడ్డి అన్నారు.

## ఊహించని ట్విస్ట్.. డాన్సర్స్ అసోసియేషన్ టెంపరరీ ప్రెసిడెంట్‌గా రఘు మాస్టర్



డాన్సర్స్ అసోసియేషన్ వివాదం కీలక మలుపు తిరిగింది. రఘు మాస్టర్‌ను టెంపరరీ ప్రెసిడెంట్‌గా సభ్యులు ఎన్నుకున్నారు. ఆ తర్వాత రఘు మాస్టర్ మాట్లాడుతూ.. డాన్సర్, మాస్టర్ కాదు.. ఇక్కడ అందరూ మెంబర్స్.. మనకు యూనియన్ కావాలి.. అది ముందుకెళ్లాలి. సుమలత గారితో మాట్లాడినపుడు కూడా ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటున్నామా లేదా.. ఏం జరుగుతుందనేది మనం అందరికీ చెప్తున్నామా లేదా అనేది అడిగాను అని అన్నారు. అలాగే అందరికీ వైరల్ అయింది ఏంటంటే.. వాళ్లకు ఫెడరేషన్ సపోర్ట్ లేదనే ప్రెస్ నోట్ రిలీజ్ చేసినపుడు మీరు ఇచ్చే హామీ ఏంటి...? అని ప్రశ్నించారు రఘు. సుమలత చేసే పనులు నాకు నచ్చుతాయి.. కానీ అందరితో ఉంటూ ట్రాన్స్‌పరెంట్‌గా ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.. ఇక్కడికి ఇన్‌ఫ్లూయెన్స్ అయి ఎవరూ రాలేదు.. ఇది మిస్ యూజ్ కాకుండా దీన్ని త్వరగా ముందుకు తీసుకెళ్లేలా నేను వచ్చాను అన్నారు. అలాగే నేను ప్రెసిడెంట్‌గా పోటీ పడుతున్నానని అనుకున్నారు కానీ అలా రాలేదు ఇక్కడికి.. నేనైనా శేఖర్ అయినా, జానీ వచ్చినా సరే ఎవరైనా యూనియన్ కోసమే పని చేయాలి.వేజెస్ ప్రాబ్లమ్‌లో మనల్ని పక్కన బెడుతున్నారు.. ఇదే


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.